సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 30, అక్టోబర్ 2024 పేజీలు - 8

# నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఇలా త్రిపాఠీ



**నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం పలువురు జిల్లా కలెక్టర్లను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. నల్గొండ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సి.నారాయ ణరెడ్డిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయగా, ఆయన స్థానంలో (2017) ఐఏఎస్ బ్యాచ్ అధికారిణి ఇలా త్రిపాఠిని నియమించింది రాష్ట్ర పర్యాటక శాఖ సంచాలకులుగా పనిచేస్తున్న ఇలా త్రిపాఠి సోమవారం నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా పదవి బాధ్యతలను చేపట్టారు. నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఇలా త్రిపాఠీకి జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి మోతిలాల్, పలువురు విభాగాల అధిపతులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అబివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాలి

## - కలెక్టర్ హనుమంతురావు



భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అబివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలని జిల్లా కలెక్టర్ హనుమంతురావు అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా ముందుగా కలెక్టర్ కార్యలయంలోని అన్ని శాఖల అధికారులు పుష్పగుచ్చాలతో సన్మానించారు. అనంతరం మిని మీటింగ్ హాల్‌లో నూతన పదవి భాధ్యాతలను స్వీకరించి వివిధ శాకల అధికారులతో మాటలాడుతు అందరు సమన్వయంతో కలసి జిల్లాను అబివృద్ధి పధంలో తీసుకుపోవాలని ,ప్రజలకు ఎప్పుడు అందుభాటులో ఉండాలని, ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆశ్రీసులతో జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెల్పారు. ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు అందెల చూడాలని అన్నారు. ప్రబుత్వ నియమ నిభంధనల మేరకు పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమములో స్దానిక సంస్దల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవిన్యూ ఆదనపు కలెక్టర్ వీరా రెడ్డి,జిల్లా ముక్య ప్రణాళిక అధికారి శోభారాణి, ఆర్‌డివోలు, అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

# రాష్ట్రంలో మట్టి రోడ్డు లేకుండా రహదారులు నిర్మిస్తా

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్రంలో ఎక్కడ మట్టిరోడ్డు అన్నదే లేకుండా ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ రహదారులు నిర్మిస్తామని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండలం పగిడిమర్రి గ్రామం సమీపంలోని సోమన్న వాగు వద్ద 38 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మూడు డబుల్ రోడ్లు, హైలెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా, 30 వేల కోట్ల రూపాయల వ్యయంతో రీజినల్ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో ఆర్అండ్‌బి రహదారులకు 600 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, శ్రీశైలం- దేవరకొండ రహదారి అటవీ ప్రాంతంలో ఉన్నప్పటికీ అభివృద్ధి చేస్తున్నామని, కనగల్ జంక్షన్‌ను 8 కోట్ల రూపాయలతో వెడల్పు చేయడం జరుగుతున్నదని, అంతేకాక అక్కడ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ధర్వేశిపురం రోడ్డు వెడల్పు చేసి నాలుగు నెలల్లో

మిగతా 2లో






# రానున్న వేసవిలో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటినుండే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎస్పీడీసీఎల్ పర్యవేక్షిక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఇతర విద్యుత్తు అధికారులతో విద్యుత్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. వేసవిలో విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు నల్గొండ పట్టణంతో పాటు, నల్గొండ గ్రామీణంలో అవసరమైన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి ఆదేశించారు. అంతేకాకుండా, విద్యుత్తు ఓవర్లోడ్ సమస్య లేకుండా చూసేందుకు అవసరమైన అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను సైతం ఏర్పాటు చేయాలని, అలాగే ఎక్కడైనా అనుకోకుండా విద్యుత్ సమస్య తలెత్తితే తక్షణమే విద్యుత్తు సరఫరా చేసే విధంగా సంచార ట్రాన్స్ఫార్మర్లను సైతం సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఇందుకు అవసరమైన ఇతర సామాగ్రి, బడ్జెట్ పై అంచనాలు రూపొందించి తక్షణం తనకు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలోనే ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కాగా వ్యక్తిగత విషయాలు, ఆరోగ్య పరమైన అంశాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తమ సమస్యలు తీర్చాలని కోరుతూ ప్రజలు మంత్రికి ఫిర్యాదులను సమర్పించారు. విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ నవీద్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో

# మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**



నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నూతన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కోరారు. నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా సోమవారం బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఉదయం నల్గొండ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా మంత్రిని కలిశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సైతం మంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వాటి ప్రాధాన్యతలు, తన శాఖ రోడ్లు భవనాలతోపాటు, ప్రస్తుతం ప్రాధాన్య కార్యక్రమాలైన ధాన్యం సేకరణ, తదితర అంశాలపై మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను పకడ్బందీగా అమలు చేయడమే కాకుండా, అన్ని అంశాలలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్ ఎస్పీలకు చెప్పారు.

సూర్య



### టైజా ఆద్వర్యంలో

# సామాజిక వేత్త కొడారి వెంకటేష్‌కు సన్మానం



భువనగిరి మేజర్‌న్యూస్ఃఇటీవల“ మహత్మ జ్యోతిబాపులే జాతీయ అవార్డు”ను అందుకున్న కొడారి వెంకటేష్ యాదవ్‌ను మంగళవారం తెలంగాణ యాదవ జర్నలిస్టు అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ యాదవ జర్నలిస్టు యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ మాటలాడుతు భారతదేశంలో 27 రాష్ట్రాలలో విస్తరించిన బహుజన సాహిత్య అకాడమీ వారు సామాజీక వేత్త కొడారి సేవలను గుర్తించి ఈ జాతీయ అవార్డును అందించారని తెల్పారు.అందుకు యాదవ జర్నలిస్టుల తరుపున సన్మానించుకున్నట్టు తెల్పారు.యాదవ బిడ్డ ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషకరం అని, రానున్న రోజులలో మర్ని అవార్డులను అందుకుని యాదవ కులస్తులకు దిక్సూచిగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు పసుల నర్సింహులు యాదవ్,జిల్లా కమీటి సభ్యులు ఎల్లముల వెంకటేష్ యాదవ్,విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా సెక్రటరీ బింగి జంగయ్య యాదవ్,నాయకులు ప్రవీణ్ పాల్గోన్నారు.

# మృతుని కుటుంబానికి మంత్రి రూ.50 వేల ఆర్థిక సహాయం



నల్గొండ రూరల్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని 11వ వార్డులో రోడ్డు ప్రమాదం జరిగిన మొహమ్మద్ సోహేల్ కుటుంబానికి మంత్రి కోమటరెడ్డి వెంకట్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మల మోహన్ రెడ్డి ద్వారా ఈరోజు రూ. 50,000/ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శంకర్, దాసరి విజయ్, దండెంపెల్లి పరుశురాం పాల్గొన్నారు.

# బీసీ గురుకులాల జిల్లాస్థాయి క్రీడలు ముగింపు



దామచర్ల, మేజర్‌న్యూస్ : దామచర్ల బీసీ గురుకుల జరిగే అండర్ 19 జిల్లా సాయి క్రీడలు 23 తారీకు నుండి 29 దాకా క్రీడలు జరిగినాయి క్రీడా పోటీల్లో దాదాపు 14 బీసీ గురుకులాలు పాల్గొన్నారు. బీసీ గురుకులాలలో ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా బీసీ గురుకులాల ఏ జీవో లింగయ్య పాల్గొన్నారు. తదనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు కూడా విజేతలు అండర్ 19 కోకో విన్నర్ దామరచర్ల, రన్నర్ మోటకొండూరు, కబడ్డీ విన్నర్ అనంతగిరి రన్నర్ మల్లేపల్లి వాలీబాల్ విన్నర్ అనంతగిరి రన్నర్ నల్లగొండ జట్లకు విజేతలకు బహుమతి అంద జేశారు. ఈ కార్యక్రమంలో దామచర్ల బీసీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి వైస్ ప్రిన్సిపాల్ రజిని నాగలక్ష్మి గురుకులాల పీఈటీలు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రస్థాయి అండర్ -14 వాలీబాల్ పోటీలకు ఎంపికైన నేనావత్ ప్రసాద్



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థి నేనావత్ ప్రసాద్ ఆదివారం నాడు 68వ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ భాగంగా వాలీబాల్ అండర్-14 బాలుర విభాగంలో నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో ఉమ్మడి జిల్లాల టోర్నమెంట్ నిర్వహించగా ఆ టోర్నమెంట్‌లో మంచి ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎంపిక అయ్యారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన నేనావత్ ప్రసాద్‌ను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కేతావత్ శ్రీను విద్యార్థిని అభినం దిస్తూ క్రీడలపై ఆసక్తితో ఎప్పటికప్పుడు క్రీడలో తన నైపుణ్యాన్ని మెరుగుపరుస్తు న్నాడని ఫిజికల్ డైరెక్టర్ కేతావత్ శ్రీను అన్నారు.రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం ప్రసాద్ పట్ల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాల అధ్యాపక బృందం ప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయి కాకుండా జాతీయస్థాయిలో ప్రపంచ స్థాయిలో తన ప్రతిభను చాటుకునే విధంగా ఆటల్లో చురుగ్గా పాల్గొనాలని ఫిజికల్ డైరెక్టర్ కేతావత్ శ్రీను అన్నారు.

### వివిధ రాష్ట్రాల పర్యటనలో

# అరుదైన రికార్డులు సాధించిన జానపాటి నగేష్ యాదవ్




గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం బోడపాడు గ్రామానికి చెందిన జానపాటి నగేష్ యాదవ్ వివిధ రాష్ట్రాల పర్యటనలు చేసి అరుదైన రికార్డులు సాధించినట్లు మంగళవారం తెలిపారు.జానపాటి నాగేష్ 22 సంవత్సరాల వయసులో ప్రజా రవాణా వ్యవస్థ ద్వారా దేశంలోని 12 రాష్ట్రాల లో పర్యటించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, అనంతరం 23 సంవత్సరాల వయసులో దేశంలోని 14 రాష్ట్రాలలో పర్యటించి ఇంటర్నేషనల్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించినట్లు తెలియజేశారు. జానపాటి నగేష్ తన సొంత వాహనం లేకుండా కేవలం ప్రజా రవాణా వ్యవస్థ ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాలలో పర్యటించి అక్కడి ప్రజల జీవన విధానం, అక్షరాస్యత, విద్య,వైద్యం, ఆహారపు అలవాట్లు, సంస్కృతి సాంప్రదాయాలను గురించి అధ్యయనం చేయడానికి 2019 నుండి దేశంలోని కేరళ, రాజస్థాన్, హర్యానా, గోవా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, చండీగఢ్, ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో పర్యటించినట్లు జానపాటి నగేష్ యాదవ్ తెలియజేశారు.

# రాష్ట్రంలో మట్టి రోడ్డు అనేది లేకుండా రహదారులు నిర్మిస్తా

(మొదటిపేజీ తరువాయి)

పనులు పూర్తి చేయనున్నామని, అలాగే తిప్పర్తి జంక్షన్ ను 9 కోట్ల రూపాయలతో వెడల్పు చేసే పనులు ప్రారంభించడం జరిగిందని, ఇటీవలే మిర్యాలగూడలో 147 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారి పనులు ప్రారంభించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. 38 కోట్ల రూపాయలతో చేపట్టిన కొత్తపల్లి- పగిడిమర్రి, పగిడిమర్రి- మదనపురం ,పగిడిమర్రి- కుదవన్ పూర్ రోడ్లతోపాటు, పగిడిమర్రి అంతారం డబుల్ రోడ్డు పనులు బుధవారం నుండి ప్రారంభం చేసి పది నెలల్లో బ్రిడ్జితో సహా పూర్తి చేస్తామని చెప్పారు.పగిడిమర్రి రోడ్డుతో పాటు, చెక్ డ్యామ్ సైతం నిర్మిస్తున్నామని, దీనివల్ల భూగర్భ జలాలు పెరిగి రైతులకు మేలు కలుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ మట్టి రోడ్డు లేకుండా గ్రామాల నుండి మండల కేంద్రానికి,మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి సుమారు 12 వేల కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి తెలిపారు. రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్లు, కాలువలు పూర్తి చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రి చెప్పారు. ప్రభుత్వం ద్వారా 100 కోట్ల రూపాయలు చేయించి వారం రోజుల నుండి బ్రాహ్మణవెల్లెముల లిఫ్ట్ పనులు నడుస్తున్నాయని,మూడు మాసాలలో లక్ష ఎకరాలకు సాగు నీరు ఇవ్వనున్నామని ఆయన చెప్పారు. అదేవిధంగా ఎస్ఎల్బీసీ సొరంగం బడ్జెట్ ను 4600 కోట్లకు పెంచి అమెరికా నుండి ఇంజన్ బేరింగ్ ని తెప్పించి రెండు నెలల్లో పనులు ప్రారంభించనున్నామని, రెండేళ్లలో ఎస్ఎల్ బీసీ పనులు పూర్తి చేసి రెండు పంటలకు నీళ్లు ఇస్తే రైతుల కళ్ళల్లో సంతోషం కనబడుతుందన్నారు. దీపావళి తర్వాత ఇల్లు లేని నిరుపేదలకు అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నామని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వడంతో పాటు, మిగిలిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్లను పూర్తి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. నవంబర్ నెలలో నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల తో పాటు, బ్రాహ్మణ వెల్లెములను రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా ప్రారంభించే ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరు ఎన్ని మాట్లాడినా మూసీ నది శుద్ధీకరణ చేస్తామని అన్నారు. అనంతరం మంత్రి నల్గొండ-ముషంపల్లి ఆర్ అండ్ బి రహదారి నుండి ఐత వారి గూడెం వరకు 95 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఈ సత్యనారాయణ రెడ్డి, డిఈ గణేష్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# చండూర్ ఇన్చార్జి ఆర్డీవోగా శ్రీదేవి



చండూర్, మేజర్‌న్యూస్ : చండూర్ ఇన్చార్జి ఆర్డీవోగా వి.శ్రీదేవి. మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నల్లగొండ ప్రత్యేక భూ పరిపాలన కలెక్టర్ వద్ద పని చేస్తున్న వి.శ్రీదేవిని చండూర్ ఇంచార్జ్ ఆర్డీవోగా నియమించారు. ఇక్కడ పని చేసిన డి.సుబ్రహ్మణ్యం వనపర్తి ఆర్డివోగా బదిలీ పై వెళ్లారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### - సిపిఎం




గుండాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు,మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గుండాల మండల డిప్యూటీ తహశీల్దార్ నీలిమకు సిపియం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వరి కోతలు ప్రారంభమై నెల రోజులు దాటినా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వల్ల మద్దతు ధర కంటే అతి తక్కువ ధరలకు అమ్ముకుంటూ రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే అదునుగా భావించిన ప్రైవేటు కాంటాల మధ్యదళారులు బస్తాకు రెండు కిలోలు కోత విధించి,తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా కాంటాలు నిర్వహిస్తున్న దళారులపై రెవెన్యూ,వ్యవసాయ శాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ?500 బోనస్ ద్వారా ఇస్తామన్న ప్రభుత్వం అధికారం చేపట్టి పది నెలలు దాటినా బోనస్, రైతుబంధు,రైతు భరోసా,కౌలు రైతులకు గుర్తింపు కార్డులు వంటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా గుండాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ అన్ని రకాల ధాన్యానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేనియెడల మండల కేంద్రంలో రైతులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మల్లెబోయిన బాలయ్య,ఖాదరి లక్ష్మయ్య,గడుగు నర్సింహ్మా, రమేష్, మల్లేష్, యాదయ్య పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులు వేతనాలు వెంటనే చెల్లించాలి : సలీం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మున్సిపల్ కార్మికులకు రావలసిన పెండింగ్ ఏరియర్స్ ఇతడు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నవంబర్ 12 నుండి నిరవధిక సమ్మె చేస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం తెలిపారు. మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ విస్తృతస్థాయి సమావేశం దొడ్డి కొమురయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఏరియర్స్ బకాయిలు ఇవ్వాలని వివిధ రూపాల్లో ఆందోళన చేసినప్పటికీ మున్సిపల్ పాలక వర్గం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులకు బట్టలు చెప్పులు సబ్బులు నూనెలు గ్లౌజులు రైన్ కోట్లు ఇవ్వడం లేదని అడిగినప్పుడల్లా టెండర్లు పిలుస్తున్నాం త్వరలో ఇస్తాం అని చెప్తూ దాటవేస్తున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో మున్సిపల్ కార్మికులకు ఆదివారం సెలవు కూడా లేకుండా పండుగలకు వారాంతపు సెలవులు ఇవ్వకుండా పనిచేయుచుకుంటున్నారని ఆరోపించారు. పెండింగ్ ఏరియార్స్, బట్టలు చెప్పులు, పండుగలు, వారంతపు సెలవులు అమలు చేయాలని కోరుతూ అక్టోబర్ 30 న కమిషనర్ కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరుగుతుందని, నవంబర్ 4 నుండి 8 వరకు ఐదు రోజులు మున్సిపాలిటీ ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తామని తెలిపారు. అప్పటి వరకు అధికారులు యూనియన్ నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల నవంబర్ 12 నుండి నిరవధిక సమ్మె చేస్తామని దానికి మున్సిపల్ పాలకవర్గమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండమల్ల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, దాసరి లక్ష్మమ్మ, కత్తుల కృష్ణవేణి, తొలకొప్పుల ఈశ్వరమ్మ తీగల ఎల్లమ్మ, కత్తుల సుజాత కత్తుల పద్మ, పాలడుగు వెంకటేశం, పందుల లింగయ్య, పెరిక అంజమ్మ నక్క సత్తయ్య, శ్రీదేవి దేవరకొండ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాస్కెట్ బాల్‌కు ఎన్.జి.కళాశాల విద్యార్థి ఎంపిక



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నాగార్జున ప్రభుత్వ కళాశాలలో బికాం మొదటి సంవత్సరం చదువుతున్న బి. తరుణ్ జాతీయ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. విద్యార్థులను ప్రోత్సాహస్తున్న వ్యాయామ అధ్యాపకుడు ఎ. మల్లేశం ను అభినందించారు. త్వరలో బెంగళూరులో జరుగనున్న అఖిలభారత బాస్కెట్ బాల్ పోటీల్లో తరుణ్ తెలంగాణ రాష్ట్రం తరపున పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. ఈ మేరకు తరుణ్ ను ప్రత్యేకంగా అభినదించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. పిల్లి సురేష్ బాబు, అకడమీక్ కోఆర్డినేటర్ డా. పరంగి రవికుమార్, పరీక్షల నియంత్రణాధికారి బి.నాగరాజు, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, ఆంగ్ల విభాగం అధ్యక్షులు డా. ప్రసన్న కుమార్, అర్థశాస్త్ర విభాగం అధ్యక్షులు డా. మునిస్వామి, ఎన్‌సిసి ఆఫీసర్ సిహెచ్ సుధాకర్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సంబరాలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన విద్యుత్ చార్జీల భారం పడకుండా బిఆర్ఎస్ పార్టీ చేసిన ప్రయత్నాన్ని పురస్కరించుకొని ప్రజల తరఫున సంబరాలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మంగళవారం మోత్కూరులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, మార్కెట్ మాజీ ఛైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల్లో ఏనాడు విద్యుత్ చార్జీలు పెంచని బిఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోనే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని ఈఆర్‌సిని ఒప్పించగలగడం జరిగిందన్నారు. మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం యొక్క వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి అని అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఇలాంటి సందర్భం చారిత్రాత్మకం అన్నారు. రాష్ట్ర ప్రజల పైన అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈ ఆర్ సి ముందు ఉంచడంలో విజయం సాధించామన్నారు. పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు స్వయంగా KTRతో పాటు మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు రాష్ట్ర ఈఆర్సీ ని కలిసి విద్యుత్ చార్జీల పెంపును ఆపాలని కోరారు, అనంతరం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ మంత్రులు ప్రశాంత్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారీ పాల్గొని ప్రజల తరఫున వాదనలను గట్టిగా వినిపించారన్నారు. ప్రజల పైన భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈ ఆర్ సి కి కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, మంచే గోవర్ధన్,దబ్బేటి శైలజ,మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పద్మారెడ్డి,వార్డ్ అధ్యక్షులు ఆన్నందాసు విద్యాసాగర్,తాటి లక్ష్మణ్,సుధగాని వెంకన్న,కూరెళ్ళ పరమేష్, చొల్లేటి నరేష్,మొరిగాల శ్రీను, జిట్ట సాయి కుమార్, అమరేందర్,కల్వల శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# నోట్ పుస్తకాల పంపిణీ



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనర్సింహారెడ్డి సహకారంతో ప్రాథమిక పాఠశాలలోని రెండు నుండి ఐదు తరగతుల విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందచేశారు. అనంతరం పాఠశాలలకు నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులు కె మహేష్, ఉమేష్ చంద్ర లను శాలువలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి సత్యనారాయణ, రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయుడు జె సుబ్ర మణ్య శర్మ, మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, రెడ్ క్రాస్ డైరెక్టర్, సోషల్ వర్కర్ సూరోజు భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

# 35 కిలోల గంజాయి పట్టివేత

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో మంగళవారం భువనగిరి రూరల్ పోలీసులు కారులో అందాజా 35 కిలోల గంజాయి ఆంధ్రా నుండి హైదరాబాద్‌కి తరలిస్తుండగా పట్టుబడినట్లు తెలుస్తుంది. మొత్తం నలుగురు వ్యక్తులు కలిసి ముందు ఒక కారును ఇద్దరు ఎస్కార్ట్‌గా వాడి వెనుక కారులో ఇద్దరు గంజాయి తరలిస్తున్నారు. నలుగురు నేరస్తులను, రెండు కార్లను, గంజాయిని, 3 ఫోన్లు సీజ్ చేసి అరెస్టు వ్యక్తులను పోలీసులు అదుపులో తీసుకొని విస్తరిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు ఇన్వెస్టిగేషన్ అనంతరం తెలియజేయటం జరుగుతుందని, రూరల్ ఎస్ఐ వి.సంతోష్ కుమార్ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు వాసాలమర్రి, కొండాపూర్, వీరారెడ్డిపల్లి, గంధ మల్ల, ములకలపల్లి, పెద్ద తండా, పల్లెపహాడ్ ,చిన్న లక్ష్మాపూర్, గోపాల్పూర్, నాగాయపల్లి గ్రామాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన వడ్లను అమ్మి నాణ్యమైన ధరను పొందాలని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పట్టు నాయక్ ,మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్ ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోన్నాయిల రఘు, మాజీ సర్పంచ్ సోమోల వెంకటేశం, మాజీ కో ఆప్షన్ రహమత్, సీనియర్ నాయకులు సుంకరి సెట్టయ్య, ఎరుకలి వెంకటేష్ గౌడ్, పోరెడ్డి పాపయ్య, పసుల సత్యనారాయణ, పాముల రాజు, బొల్లారం జగదీష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో వాసాలమర్రి సెక్టార్



కింద ఉన్నటువంటి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ను పిఏసిఎస్ వైస్ చైర్మన్ లేకుండానే ప్రారంభించారని పిఏసిఎస్ చైర్మన్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పై తక్షణమే జరిపి చర్యలు తీసుకోవాలని పిఏసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు అన్నారు. అనంతరం గ్రామ రైతులతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమర్థత పాలన వ్యవహరించిన అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు, గ్రామస్తులు లేకుండానే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏ విధంగా ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోనే జహంగీర్ ,రెబ్బ సత్తయ్య, గోనె కృష్ణ ,సింగం ప్రభాకర్, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు గోనె శోభ, గోనే నర్సింలు, బండారి శ్రీశైలం, లక్కాకుల శ్రీరాములు ,వల్లపు మహేందర్, శివరాత్రి రామచంద్రం, ఓర్సు బిక్షపతి, తూటి నవీన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ



హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలంలోని బూరుగడ్డ మాచవరం గ్రామానికి చెందిన మాడుగుల అంజయ్యకు సీఎం సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన 32 వేల విలువ గల చెక్కును బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గ్రామ మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ మంగళవారం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వము కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో గడ్డం నాగయ్య, మేకపోతుల వెంకయ్య, యరగాని నరసింహ రావు, యరగాని గోపి, బత్తిని వీరబాబు, నాగేంద్రబాబు, చిమట కొండలు,మాడుగుల లింగయ్య, కనకయ్య పాల్గొన్నారు.

సూర్య



# ఉపాధ్యాయులారా ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

## జాతీయవాదులకు మద్దతు నివ్వండి

### తీకుళ్ళ సాయిరెడ్డి




సూర్యాపేట, మేజర్‌న్యూస్ : రాబోయే మార్చిలో జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హత గల ఉపాధ్యాయులు తమ ఓటును బాధ్యతగా భావించి వెంటనే నమోదు చేసుకోవాలసిందిగా ఎ.పి.యు.ఎస్, టి.పి.యు.ఎస్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి ఉపాధ్యాయులను కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఫైరిస్టేషన్ దగ్గర గురుకుల పాఠశాల, జి.ప. ఉ.పా.బాలెంల, ఎర్కారం, సోలిపేట, తిమ్మాపురం, అర్వపెల్లి, పసునూరు, తిరుమలగిరి, తొండ తదితర పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలసిందిగా ఉపాధ్యాయులందరిని కోరనైనది. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు 1)దరఖాస్తు ఫామ్.19, )సర్వీస్ సర్టిఫికెట్ పైన ప్రధానోపాధ్యాయులు /ప్రిన్సిపాల్ సంతకం చేసిన సర్వీస్ సర్టిఫికెట్ కాపీ 3)ఓటరు ఐడి, 4).ఆధార్ కార్డ్, 5)పాస్పోర్ట్ సైజ్ ఫొటో ఉండాలన్నారు. 2019 లో ఉన్న ఓటర్ జాబితా పూర్తిగా రద్దయినందున ప్రతి ఒక్కరూ మళ్ళీ నమోదు చేసుకోవాల్సిందేనని తెలిపారు. నమోదుకు నవంబర్ ఆరవ తేది వరకు మాత్రమే గడువు ఉన్నదని వెంటనే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత మార్చి నుండి ఉద్యోగవిరమణ పొందిన వారు కూడా తమ ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల సౌకర్యార్థం సూర్యాపేట లోని వాణిజ్య భవన్ సెంటర్ లో గల సాయికృష్ణ నెట్ సెంటర్‌లో మేము అందించే ఉచిత సేవలను వినియోగించుకొని అందరూ తమ ఓటును నమోదు చేసుకోవచ్చు అన్నారు.ప్రస్తుతం విద్యారంగ, ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలు,మెడికల్ కళాశాలల సమస్యలు పరిష్కరించ బడాలంటే, ప్రభుత్వ పాఠశాలలు, విద్యాలయాలు కాపాడ బడాలంటే జాతీయవాదులకు అండగా నిలిచి కౌన్సిల్‌కు పంపాలని ఉపాధ్యాయులను సాయిరెడ్డికోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాలలో మండల పశువు వైద్యాధికారి డాక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల క్యాంపులలో భాగంగా భక్తాలపురం గ్రామం లొ గాలి కుంటు పశువుల చర్మం పై నల్లని మచ్చలు రాకుండా నివారించడం కొరకు మంగళవారం గ్రామములో 25 పశువులకు 110 గేదలకు వైద్య పరీక్షలు చేసి టీకాలు వేయటం జరిగిందని మండల పశువైద్యాధికారి డాక్టర్ వెంకన్న తెలిపారు.ఈ కార్యక్రమం లొ సిబ్బంది గోపాల మిత్రలు సైదులు, నగేష్, మహమ్మద్ అలీ, రైతులు పాల్గొన్నారు.

# కృషక్ భారతి కో- ఆపరేటివ్ లిమిటెడ్ ఆర్‌జిబి మెంబర్‌గా జుట్టుకొండ సత్యనారాయణ



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : భారత ప్రభుత్వం నుండి స్వతంత్ర నియంత్రణ పొందిన బహుళ రాష్ట్ర సహకార సంస్థ అయినా కృషక్ భారతీ కో- ఆపరేటివ్ లిమిటెడ్ హైదరాబాద్‌గా రాయినిగూడెం పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాదులోని హాకా భవన్ లో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జుట్టుకొండ మాట్లాడుతూ తన ఎన్నికల సహకరించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నల్ల మాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డికి రాయినిగూడెం సహకార సంఘ పాలకవర్గం, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# చేప పిల్లల పంపిణీ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం 100% సబ్సిడీపై అందిస్తున్న చేప పిల్లలను జిల్లా మత్స్య శాఖ అధికారి నాగులు నాయక్ మంగళవారం ఇంచార్జి తహసిల్దార్ లాలు నాయక్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రభుత్వం పూర్తి సబ్సిడీపై చేప పిల్లలను అందించడం అభినందనీయమని అన్నారు. మండలంలో ఆరు మత్స సహకార సంఘాల ద్వారా మండలంలోని దుపహాడ్, గాజులమల్కాపురం, లింగాల, మాచారం, మహ్మదాపురం, పెన్ పహాడ్, సింగారెడ్డిపాలెం, పొట్లపహాడ్ గ్రామాల్లోని 30 కుంటలకు 2.89 లక్షల చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సొసైటీల ఖాతాల్లో నేరుగా చేప పిల్లలను ఖరీదు చేసే విధంగా ఎకౌంట్లో అమౌంట్ జమ చేయనున్నట్లు ఆదిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. ఈ విధానం వల్ల సకాలంలో లబ్ధిదారులు చేప పిల్లలను ఖరీదు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫీల్డ్ మెన్ మల్లికార్జున్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపేందర్, సుమలత, డేటా ఎంట్రీ ఆపరేటర్ రోసీ, రెవెన్యూ సిబ్బంది, వివిధ గ్రామాల మత్స్య సహకార సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలి

### – ఇంచార్జి తహసిల్దార్ లాలునాయక్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఇంచార్జి తహసిల్దార్ లాలునాయక్ అన్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాల కమిటి సభ్యులు మరియు ట్యాబ్ ఆపరేటర్లతో మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతు కొనుగోలు కేంద్రాలలో రైతులు వడ్లు వేసినప్పుడు సీరియల్ రిజిస్టర్ తప్పకుండ రాయాలని, రైతులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా కాంటాలు వేసి, తొందరగా దిగుమతి అయ్యేటట్లు చూడాలని, కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం డి అజయ్ నాయక్, ఏఈఓలు, సంధ్య, మురళి, రాకేష్, ఇంచార్జ్ సీసీ ఆశ, ట్యాబ్ ఆపరేటర్ స్వరూప, ధనలక్ష్మి, విజయ, అన్నమేరి, శైలజ, ఇందిరమ్మ, సుశీల, చంద్రకళ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ముత్తయ్య మృతి బిఆర్‌ఎస్ పార్టీకి తీరని లోటు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అంజనపల్లి ముత్తయ్య మృతి బిఆర్‌ఎస్ కు తీరని లోటని బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు, రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ జిల్లా



అధ్యక్షులు కొండమీది గోవిందరావు అన్నారు. మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అంజనపల్లి ముత్తయ్య అనారోగ్యంతో సోమవారం మరణించగా ఆయన మృత దేహంపై మంగళవారం పార్టీ కండువా కప్పి, పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, నాయకులు మిరియాల సతీష్, సురపల్లి సైదులు, కట్టేల జార్జి, కట్టెల వెంకటేశ్వర్లు, గడ్డం వెంకన్న, బెల్లంకొండ వెంకన్న, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# నూతనంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జికు స్వాగతం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏస్ శిరీష ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాదరంగా ఆహ్వానించి పూల గుచ్ఛంతో స్వాగతం పలికారు, అనంతరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి. ఏస్ శిరీష మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్ సహకారంతో కోర్టును సవ్యంగా నడిపిద్దామని కేసులను త్వరగా డిస్పోజల్ చేద్దామని, రామన్నపేటలో బార్ సమన్వయంతో ముందుకు సాగుదామని, జడ్జి.ఏఎస్ శిరీష అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం ఏ మజీద్, కార్యదర్శి కేమ రామదాసు, సీనియర్ అడ్వకేట్స్ కంపాటి యాదగిరి, నరేందర్ రావు, జి ప్రభాకర్, లింగయ్య, సత్తయ్య , మామిడి వెంకట్ రెడ్డి శ్రవణ్ కుమార్, బి డేవిడ్, పి జగతయ్య, శ్రీశైలం ఏస్ బాలరాజు, దినేష్, స్వామి, రమేష్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ నుండి ఆర్థిక సహాయం అందజేత

రామన్నపేట, మేజర్‌న్యూస్ : నల్లగొండ రంగా రెడ్డి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం నీర్నెంల గ్రామానికి చెందిన సాగర్ల ఐలమ్మ నీర్నెముల పాలసంఘంలో పాలు పోస్తు ఇటివల అకాల మరణం చెందారు, వారి కుటుంబానికి మదర్ డేయిరి నుండి వచ్చే ఆర్థిక సహాయం10వేలను చిట్యాల పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ కర్నాటి చెన్నా రెడ్డి, ఐలమ్మ భర్త మల్లయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్‌లు కట్ట రామ్ రెడ్డి, కాసోజు సైదాచారీ, సూరపురెడ్డి, జనార్ధనరెడ్డి, షణ్ముఖ చారీ, నీర్నేముల పాల సంఘం చైర్మన్ దొంతర బోయిన శివలీల దాసు, డైరెక్టలు సాగర్ల యాదయ్య, సుర్వి అండాలు, సాగర్ల వెంకన్న, సుర్వి సురేష్, సాగర్ల మల్లయ్య,కార్యదర్శి నోముల శంకర్ పాల్గొన్నారు.



# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

## గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు



కోదాడ, మేజర్‌న్యూస్ : క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని జిల్లా గ్రంధాల చైర్మన్ వంగవీటి రామారావు మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డిలు అన్నారు. మంగళవారం పట్టణ పరిధి కొమరబండ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ బాల బాలికల కబడ్డీ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎజిఎఫ్ సెక్రటరీ ఆజం బాబా కౌన్సిలర్ మామిడి పద్మ, డేగ శ్రీధర్, ఎస్ఎంసి చైర్మన్ క్రీడల కన్వీనర్ కొండల్ పెట్టా నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రకాస్ డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి



కోదాడ, మేజర్‌న్యూస్ : వైద్య వృత్తికి ఆది దేవుడు నాయి బ్రాహ్మణుల కులదైవమైన వైద్యనారాయణ శ్రీ భగవాన్ ధన్వంతరి స్వామి జయంతి వేడుకలను నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలోని సంఘ భవనంలో నాయి బ్రాహ్మణ పెద్దలంతా కలిసి ధన్వంతరి స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో మానవ జన్మ మొదలైన నాటి నుంచి మందులు లేని రోజుల్లో ఆయుర్వేద వైద్యంతో వైద్యం అందించిన మహానీయుడు ధన్వంతరి స్వామి అని కొనియాడారు. ప్రాచీన ఆయుర్వేద వైద్యం సమాజానికి ఎంతో శ్రేయస్కరణమని తెలిపారు. స్వామివారి శిష్యుడైన చరకుడు తమ నాయి బ్రాహ్మణ కులానికి చెందిన వాడుకవడం తమకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సురభినరసయ్య, ఆలేటి పెద్ద సత్యనారాయణ, తాడేపల్లి గోవిందరావు, ఆలేటి చిన్న సత్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, ఆలేటి రాంబాబు, ఆలేటి వెంకటేశ్వర్లు, గుడిమల శ్రీహరి, సంఘ అధ్యక్షులు ఆలేటి గోపి, ఉపాధ్యక్షులు వెన్నెల శ్రీను, వినుకొల్లు శ్రీను, సన్నాయిల వీరబాబు, ఉపాధ్యక్షులు మురళి, ప్రచార కార్యదర్శి ఆలేటి రాజేష్, రాంబాబు, సభ్యులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న నూతన కలెక్టర్

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న యం.హన్మంతరావు ఐఏఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ వీరు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరు ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా, అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి స్వామి వారి చిత్రపటాన్ని అందజేయగా డి ఈ ఓ దోర్బల భాస్కర్ శర్మ లడ్డు ప్రసాదం అందజేశారు.



# యదేచ్ఛగా అక్రమ మందు గుండు విక్రయాలు

## మామూళ్లకు అలవాటు పడి పట్టించుకోని అధికారులు





నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మందు గుండు సామాగ్రిని అనుమతులకు తిలోదకాలు ఇచ్చి విక్రయాలు జరుపుతున్న అధికారులు మామూల్ల మత్తులో పడి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో అక్రమ వ్యాపారులు జనవాసాల నడుమ యదేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారు. నేరేడుచర్లలో గతంలో తయారీ కేంద్రాలలో, అమ్మకాలలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నప్పటికీ వ్యాపారులు అలాంటి అనుమతులు లేకుండా జనావాసాల నడుమ ఇష్టం వచ్చినట్లు విక్రయాలు జరుపుతుండడం పలువురికి భయాందోళనలు కలిగిస్తున్నాయి. ఈ సంవత్సరం జూన్ నెలలో ప్రమాదం జరిగినప్పటికీ సంబంధిత యజమానులు అధికారులతో కుమ్మక్కై కేసులు నమోదు చేయించుకోకపోవడంతో నాకేం కాదులే, మమ్ములు ఎవరు ఏమి చేయలేరన్న ధైర్యంతో తమ వ్యాపారాలను మళ్లీ కొనసాగిస్తూ ఉండడంతో వ్యాపార కేంద్రాల పక్కన ఉన్న యజమానులు, ప్రజలు బిక్కు బిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా వ్యాపారం కొనసాగిస్తూ లక్షలు గడించిన వ్యాపారులు, ఎవరికి ఏం తాగాలి ఇవ్వాలో తెలుసన్న ధైర్యంతోనే ఇలా వ్యవహరిస్తున్నారని కొందరు గుసగుసలాడుకుంటున్నారు. జనం గోడు పట్టించుకోని అధికారులు వ్యాపారులు ఇచ్చే తాయిలాలకు లోబడి ప్రజల సమస్యను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని, వ్యాపారులకు అనుకూలంగా మారి నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వ్యాపారం నిర్లక్ష్యానికి జరగబోయే ప్రమాదానికి ఎవరు జవాబుదారీగా ఉంటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మతాబుల పేరుతో మోతాదుకు మించిన మందు గుండు సామాగ్రిని విక్రయాలు జరుపుతున్న చర్యలు తీసుకోకుంటే ప్రమాదానికి అధికారులే బాధ్యులు అవ్వక తప్పదు.

# లండన్‌లో ఉన్న థేమ్స్ నదిలా మన మూసి నదిని కూడా అభివృద్ధి చేసుకుందాం

## – ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లండన్ పర్యటనలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నారైలు ముఖ్యపాత్ర వహించారన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా వివిధ దేశాల్లో పర్యటించి ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గ సభ్యులు అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రాష్ట్రానికి 40 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. తెలంగాణలోని యువత ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా సరే ఉద్యోగాలు వ్యాపారాలు చేసుకునే విధంగా వారిని తీర్చిదిద్దడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని స్థాపిస్తున్నామని తెలియజేశారు. మూసీ నది ప్రక్షాళన కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలో ఉన్న నగరాలతో పోటీపడే విధంగా మూసీ నదిని అభివృద్ధి చేసి పెట్టుబడులు వ్యాపార కార్యక్రమాలు పెంపొందించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందన్నారు. లండన్ లోని థేమ్స్ నది, దక్షిణ కొరియా రాజధాని సీయోల్ లో ఉన్న చుంగెచాన్ నదిల కంటే కూడా గొప్పగా మూసి నదిని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు వాటి అమలు విధానంలో ఎన్నారైలు కూడా తమ సూచనలను, సలహాలను ఇచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించింది. వాటికి సంబంధించిన వ్యవహారంలో భాగస్వామ్యం ఉన్న ఎంతటి పెద్దలపైన రాష్ట్ర ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందన్నారు..ఈ సందర్భంగా కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎన్నారై విభాగం ప్రతినిధులు శ్రీ గంప వేణుగోపాల్, శ్రీ సుధాకర్ గౌడ్, సుబ్బురు శ్రీకాంత్, ఇతర ఎన్నారై ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# పట్టణంలో ఉన్న బ్రిడ్జిని తొలగించాలని ర్యాలీ

## ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో గాంధీబొమ్మ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు పట్టణం లో ఉన్న బ్రిడ్జిని తొలగించాలని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ పట్టణంలో గత ప్రభుత్వం కేవలం కాంట్రాక్టర్ల కోసం ఇష్టానుసారంగా స్థానికులు స్థానికులకు ఉపాధి దూరం చేస్తూ బ్రిడ్జి నిర్మాణం చేసింది. అయితే దీనివలన రోడ్డుకి ఇరువైపులా వ్యాపారులు రోడ్డుపైన పడడమే కాకుండా ఆ చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉంటున్నాయి. దీంతోపాటు తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గత అసెంబ్లీ ఎలక్షన్లో గౌరవ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన మేనిఫెస్టోలో కూడా బ్రిడ్జిని తొలగిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు కూడా ఆ యొక్క అంశం పైన ఎలాంటి స్పందన లేదు దీనిని నిరసిస్తూ సోమవారం రోజు స్థానికులతో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ప్రభుత్వానికి డబ్బులు లేకుంటే చెప్పండి చందాలు వేసుకొని అయినా తొలగిస్తాం ఇకనైనా తొలగించే చర్యలు చేపట్టకుంటే స్థానికంగా ఉన్నటువంటి బాధితులు ప్రజలతో కలిసి బీర్ల ఐలయ్య ఇంటిని ముట్టడిస్తామని చెప్పి ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య ,స్టేట్ సెల్ నెంబర్ రచ్చ శీను, మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ ,%ఎయిఎవ% పట్టణ అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, బీసీ మూర్చ అధ్యక్షులు మందోజి నరేష్ ,కిసాన్ మోర్చా అధ్యక్షులు సుడుగు రాజిరెడ్డి, సీనియర్ నాయకులు రంగా సత్యం జవహర్ మిట్ట విరేష్ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రంగ రేఖ హేమలత , వాల్మీకి అజయ్ ,కార్తీక్, సుధగానీ శివ, మెరుగు వెంకటేష్, సాయి, వంశీ, ప్రసాద్,ఆకుల దేవ,కుమార్, గోపి, అబ్బులు,శివాజీ, కొన్నే ప్రశాంత్ నరేష్,విజయ్,మహేష్, శ్రీకాంత్, బాధితులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో ఎల్ఈడి లైట్లు ప్రారంభం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామంలో మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి సహకారంతో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులు నుండి 1,00,000/- మంజూరు అయిన వీధిలైట్లను మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందుల బీరప్ప, దండు లింగస్వామి, ఆరకంటి పాపయ్య, కోతాటి బుచ్చయ్య, బొడ్డుపల్లి వెంకన్న, మందుల స్వామి, అద్దంకి రామలింగం, వల్లూరి యాదయ్య, బొల్లం శ్రీను, బొల్లం యాదగిరి, పాలించ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహిస్తున్న పూజారి

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసా గాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం ధరూరి వినయ్ మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మం డపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన జూలూరి వెంకన్న ఇటీవల మృతి చెందగా అతని కుమారుడు జూలూరి అనిల్ మిత్రులైన శ్రీ మాత యూత్ సభ్యులు వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యంతో పాటు 14 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారగని రమేష్, బొడ్డుపల్లి ఉదయ్, కాముని కిరణ్ కుమార్, గడ్డం మహేష్, మారగాని మహేష్, బత్తిని మనోజ్, కనకటి ప్రవీణ్, గొడుగు మహేష్, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ఆపడంలో బిఆర్ఎస్ విజయం సాధించినందుకు నాయకుల సంబరాలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రజల తరఫున సంబరాలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణుల పిలుపు మేరకు, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశాను సారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ళ వెంకన్న, నాయకులు బత్తుల విద్యాసాగర్, మూరగుండ్ల సైదులు, ఉప్పల వీరు యాదవ్, ఏనుగ లింగారెడ్డి, వీరమల్ల యాదగిరి, ఇమ్మిరెడ్డి రవి, కరుణాకర్ రెడ్డి, సంపత్, సురేందర్, వెంకటాచారి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చామల జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జైపాల్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ఆసుపత్రిలో రోగులకు, పండ్లు, గర్భిణీ స్త్రీలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ పాస్ట్ జోన్ ఛైర్మెన్ ఎర్ర శంభు లింగా రెడ్డి, చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, క్లబ్ సభ్యులు, దునక వెంకన్న, రామడుగు వెంకట్రామ శర్మ, వావిలాల రామలింగయ్య శర్మ, దామెర్ల శ్రీనివాస్, బచ్చు ఆంజనేయులు, గుండ్ల రామ్మూర్తి, మద్ది వెంకటరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, నిమ్మల వీరస్వామి, బండారు శంకర్, బల్లెం ప్రణయ్ తరంగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత ధనుంజయ్, జమ్ము అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పోషకాహారం తీసుకోవాలి




శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు పోషకాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ పాల్వాయి వెంకటేష్, లయన్స్ క్లబ్ పాస్ట్ జోన్ ఛైర్మెన్ ఎర్ర శంభు లింగారెడ్డిలు అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 13వ వారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్, శంభు లింగారెడ్డిలు మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా వ్యక్తిగత పరి శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. నెల, నెలా వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ వారు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామల జైపాల్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గర్భిణి మహిళలలకు, ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, ప్రతినిధులు దునక వెంకన్న, రామడుగు వెంకట్రామశర్మ, రామలింగయ్య శర్మ, దామెర్ల శ్రీనివాస్, మద్ది వెంకట రెడ్డి, నిమ్మల వీరస్వామి, పిహెచ్ఎన్ రాములమ్మ,సూపర్ వైజర్లు దయామణి, మరియాహెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, సుమతి, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపు డీలర్లు నిబంధనలు పాటించాలి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్



రాజాపేట, మేజర్‌న్యూస్ : విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాల్లో ఫర్టిలైజర్ షాపు డీలర్లంతా వ్యవసాయ శాఖ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి (డీఏవో) గోపాల్ అన్నారు. మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. స్టాకు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మీ ప్రాంతానికి అనువైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి పద్మజ ఉన్నారు.

## నవంబర్ 4 తేదీన చలో నల్గొండ

### ఎమ్మార్పీయస్ మండల అధ్యక్షులు కలకొండ హరీష్ మాదిగ




అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల తీర్పు అనంతరం తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను విస్మరించిందని ఎమ్మార్పిఎస్ అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు కలకొండ హరీష్ అన్నారు ఎస్సీ వర్గీకరణ లేకుండానే తెలంగాణలో వేలాది ఉద్యోగాలను భర్తీ చేసి మాదిగలను నమ్మించి తీవ్రమైన అన్యాయం చేస్తున్న చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరికి నిరసనగా నవంబర్ 4 వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలోని జెఎస్ఎం గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరయ్యే ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఉమ్మడి నల్గొండమహాసభకుపెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బాధ్యత గల ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఉద్యమ నాయకులు తమ సొంత గ్రామం సొంత మండలం తమ నియోజకవర్గ నుండి వ్యక్తిగత చొరవ తీసుకొని ప్రతి నియోజకవర్గానికి జన సమీకరణకై లి200 మందికి తగ్గకుండా ప్రతి మండలానికి 2 లేదా 3 పెద్ద వాహనాల చొప్పున తమ పరిధిలో ఒక్క మండలం తీసిపోకుండా అన్ని మండలాల ప్రాతినిధ్యం ఉండేటట్లు తరలించగలరు. వాహనాల ఏర్పాట్లకు ప్రత్యేకమైన శ్రద్ధ వహించి పెద్ద ఎత్తున విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్ర్యమంలో ఎమ్మార్పీయస్ నాయకులు కొట్రా గోవర్ధన్ మాదిగ కలకొండ మహేష్ మాదిగ, పెరుపాక సైదులు మాదిగ, వెంకటేశ్వరావు మాదిగ సైదులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సత్యనారాయణ స్వామి వ్రతాల కోసం తగిన ఏర్పాట్లు

### ఈవో భాస్కరరావు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : నవంబర్ 2 నుంచి డిసెంబర్ 1 వరకు జరిగే కార్తీక మాసోత్సవాలకు యాదగిరిగుట్ట ఆలయంలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. మంగళవారం ఆయన కొండపైన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మట్లాడుతూ సత్యనారాయణ స్వామి వ్రతాల కోసం భక్తులు తరలివస్తారని.. అందుకు తగినట్లుగా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల రోజుల పాటు నిత్యం ఆరు దఫాలుగా వ్రతాలు జరిపించనున్నట్లు ఈవో తెలిపారు. కొండ కింద వ్రత మండపం హాల్ లో ఉదయం 7 గంటల నుంచి ప్రతి రెండు గంటలకోసారి సాయంత్రం 6 గంటల వరకూ వ్రతాలు కొనసాగుతాయని తెలియజేశారు. కార్తీక పౌర్ణమి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 15వ తేదిన కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఉదయం 5:30 నుంచి సాయంత్రం 7 వరకు 8 బ్యాచ్ ల చొప్పున వ్రతాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా పాత గుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు ఐదు బ్యాచుల చొప్పున వ్రతాలు నిర్వహించనున్నట్లు, కార్తీకమాసం రోజు 6 బ్యాచ్ లు నిర్వహించన్నట్లు చెప్పారు. కార్తీక పౌర్ణమి రోజు కొండపైన శివాలయంలో సాయంత్రం ఆకాశదీపారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## జాతీయ అవార్డు అందుకున్న మోత్కుపల్లి నవీన్

రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మోత్కుపల్లి నవీన్ కుమార్‌ను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో అంబేద్కర్ జాతీయ అవార్డును బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రామకృష్ణ, ప్రముఖ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. విద్యార్థి ఉద్యమ నాయకునిగా జీవితాన్ని మొదలుపెట్టి, ప్రజా ఉద్యమకారుడిగా, దళిత చైతన్య వేదికల ద్వారా దళిత బహుజన ఉద్యమాలు చేస్తూ ప్రజలతో మమేకమై అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నేను పడిన శ్రమనే ఈ అవార్డు రూపంలో గౌరవం దక్కిందని. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందన్నారు.



# నూతన కలెక్టర్‌ను సన్మానించిన చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లాకు నూతన కలెక్టర్‌గా పదవి భాధ్యతలను తీసుకున్న హనుమంతరావును భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో బుకేతో సన్మానించారు.వీరితో పాటు మున్సిపల్ కమీషనర్ పి.రామాం ఉలరెడ్డి కూడ మార్యద పూర్వకంగా కలెక్టర్‌ను కలసినారు.

# ఎమ్మెల్యే కుంభం సహకారంతో బొల్లేపల్లి కాలు పనులు ప్రారంబం

## – చైర్మన్ కునుకుంట్ల రేఖ



భువనగిరి, మేజర్‌న్యూస్ ః గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాంత రైతులు పైర్తిగా అన్యాయం జరిగినదని,కాని కాంగ్రేస్ పాలనలో స్దానిక ఎమ్మెల్యే కుంభం అపిల్ కుమార్ రెడ్డి చొరవతో బొల్లేపల్లి కాలువ పనులు ప్రారంబమైనాయని మార్కెట్ కమీటి చైర్మన్ కునుకుంట్ల రేఖ బాబురావు తెల్పారు.ఈ సందర్బంగా జరుగుతున్న కాలువ పనులను పరిశీలించి మాటలాడుతు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం అని నీళ్ళు,నిధులు,నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చి, తెలంగాణ వనరులను దొపిడి చేసారని తెల్పారు.రైతులను ,ప్రజలను పట్టించుకో లేదు అని అన్నారు.కాని స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నియోజక వర్గం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని తెల్పారు.అభివృద్దే ప్రదానంగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారని తెల్పారు.బొల్లేపల్లి కాలువ పూర్తి అయితే ప్రజల,రైతుల చిరకాల స్వప్నం నేరవేరుతుందని తెల్పారు.ఈప్రాంత రైతులు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటారని తెల్పారు.ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ మద్ది బుచ్చి రెడ్డి,మాజీ ఎంపిటిసి గడ్డమీది చంద్రకళ వీరస్వామి నాయకులు పాల్గోన్నారు.

# కలెక్టర్ హనుమంతురావును కలసిన జర్నలిస్టులు

భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లాకు నూతనంగా కలెక్టర్ పదవీ భాధ్యతలను తీసుకున్న కలెక్టర్ హననుమంతు రావును భువనగిరి జర్నలిస్టులు కలసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెల్పారు.వీరు రాష్ట్ర ఐ అండ్ పీ ఆర్ కమీషనరేట్‌లో విధులను నిర్వహించారు.ఈ కార్యక్రమములో పలువురు జర్నలిస్టులు పాల్గోన్నారు.



## వ్యవసాయం చేసిన రైతుబిడ్డగా

# రైతు సంక్షేమ కమిషన్ సభ్యునిగా ఎన్నిక కావడం సంతోషం

## చెవిటి వెంకన్న యాదవ్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : వ్యవసాయం చేసిన రైతుబిడ్డగా రైతు సంక్షేమ కమిషన్ సభ్యునిగా ఎన్నిక కావడం నాకు చాలా సంతోషంగా ఉందని చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘంలో రైతు సంక్షేమ కమీషన్ సభ్యులుగా తను ఎన్నికైన సందర్భంగా చైర్మన్ గుడిపాటి సైదులు ఆధ్వర్యంలో కమిటీ డైరెక్టర్లు తనను ఘనంగా సన్మానించిన అనంతరం మాట్లాడినారు. నాకు ఈ ఈ పదవి లభించినందుకు సహకరించిన ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపినారు. నేను ఇదివరకు తిరుమలగిరి వ్యవ సాయ మార్కెట్ చైర్మన్‌గా రెండుసార్లు, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లుగా రెండుసార్లు ప్రజలకు సేవ చేసే కార్యక్రమం నాకు లభించగా, నేడు రైతులకు సేవ చేసే కార్యక్రమం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈ వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు రామచంద్రు, మజీద్ రవీందర్ రెడ్డి యాకయ్య బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన మేక సంతోష రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంజూరు అయిన రూ.22500/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారునికి ఇంటికి వెళ్లి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల కాంగ్రెస్ నాయకులు కుంభం యాదగిరి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బోంధు రవి, ఇరగిదిండ్ల బిక్షమయ్య, వేంపల్ల శ్రీనివాసు, రావుల గోపాల్ అబ్బ నబోయిన యాదయ్య, మట్టి పెల్లి శంకర్, దెయ్యాల స్వామి, దాం సత్తయ్య, మేక యతీష్ రెడ్డి, ఎడ్ల యాదయ్య, బొందు స్వామి, బండారు లింగస్వామి, మదనబో యిన రాజు, దాం యాదయ్య, చికూరు గిరి తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపు కోసం మండల పిఆర్టియు అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం దాచారం జడ్పీహెచ్ఎస్, సోమావరం జడ్పిహెచ్ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్టియు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండల మాజీ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో శ్రీపాల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మన్నెం ఉమాపతి రెడ్డి, మండల కార్యదర్శి బి. నాగయ్య, దాసారం జిహెచ్ఎం మాలోతు బాలు, స్రవంతి, బి. రేణుక, సురేందర్, గోవిందయ్య, వినోద్, సైదయ్య, సైదావి, హరీష్,శ్రీనివాస్, పిఎస్ సోమావరం ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లక్ష్మయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల అంకిత బావంతో పని చేసే

# ఉద్యోగస్తుల సేవలు మరువలేనివి

## మునుగోడు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్

మునుగోడు, మేజర్‌న్యూస్ : విధుల పట్ల అంకిత బావంతో పని చేసే ఉద్యోగస్తుల సేవలు మరువలేనివి అని మునుగోడు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ అన్నారు.మంగళవారం మునుగోడు ఎంపిడిఓగా విధులను నిర్వహించి బదిలీ పై వెళ్తున్న కె.పూజ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రతి ఉద్యోగికి జీవితంలో బదిలి పై వెళ్ళడం సర్వ సాధారణం అన్నారు.కానీ కొద్ది కాలంలోనే మండల వ్యాప్తంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తికువెళ్లి అందరి మన్నలను పొందడం అందరికీ సాధ్యం కాదని ఆమె మండలానికి చేసిన సేవలను కొనియడారు. బదిలీ పై సంగారెడ్డి జిల్లాకు ఏపిడిగా వెళ్ళడం అభీమందనీయం అన్నారు.అనంతరం బదిలీ పై వెళ్తున్న కె.పూజకు ఎంపీపీతో పాటు మండల పంచాయతి కార్యదర్శిలు శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.అంతకన్న ముందు ఇంఛార్జి ఎంపిడిఓగా ప్రస్తుతం కార్యాలయ సూపరింటెండెంట్ బాధ్యతలు నిర్వహిస్తున్న మేకల విజయ భాస్కర్ మునుగోడు ఇంఛార్జి ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండలం సీనియర్ అసిస్టెంట్ నాతల వెంకట్రమణా రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనిదీప్, పంచాయతి రాజ్ ఏఈ సతీష్ రెడ్డి,ఏపియం దాసరి మైస్వశ్వ రావు,ఏపిఓ ఇండ్ల నాగరాజు,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శులు చిత్రం రమేష్,మానస,సంగీత,శ్రీనివాస్ సరిత, వెంకటేష్, లింగస్వామీ తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాల నడుమ రమేష్‌కు కన్నీటి వీడ్కోలు

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : అశ్రు నయనాల నడుమ జనహృదయ నేత, స్నేహంతో సహవాసం చేసే స్నేహ పిపాసి, తెలుగుదేశం జిల్లా నాయకుడు పాల్వాయి రమేష్‌కు మంగళవారం నాడు అశేష జనవాహిని నడుమ కన్నీటి వీడ్కోలు పలికారు. తెలుగుదేశం పార్టీ బ్యూరో సభ్యుడు బక్కిని నరసింహ, రాష్ట్ర నాయకులు నెల్లూరు దుర్గాప్రసాద్, బంటు వెంకటేశ్వర్లు, మువ్వా అరుణ్ కుమార్, సిపిఎం రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, ఐజేయు రాష్ట్ర నాయకులు చలసాని శ్రీనివాసరావు, తదితరు అన్ని పార్టీల ముఖ్య నాయకులు, అశేష మిత్ర బృందం, వందలాది మంది అభిమానులు నడుమ పూలమాలలతో నివాళులు అర్పించి బాణా సంచాల, డీజే, డప్పు, బ్యాండ్ వాయిద్యాల నడుమ భారీ ర్యాలీగా చివరి మజిలీ వరకు వెళ్లి నివాళులర్పించారు.

సోమవారం నాడు వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించి, అన్న తర్పణాన్ని దగ్గరుండి పర్యవేక్షించి చివరి భక్తుల వరకు మంచి చెడులను చూస్తూ అడిగి తెలుసుకుంటూ, వచ్చిన ప్రతి ఒక్కరిని పలకరిస్తూ, ఎంతో ఆప్యాయంగా పలకరించిన రమేష్ కార్యక్రమం పూర్తయిన మరుగంటకే ఆ దేవుడు సన్నిధిలోనే కుప్పకూలిపోయి ఆసుపత్రి వరకు వెళ్లిన ప్రాణం వీడి కాలారాని లోకాలకు వెళ్లిన మిత్రుని,శ్రేయోభిలాషి తుది వీడ్కోలలో చిరకాల మిత్రులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొనతం చిన వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు నాగండ్ల శ్రీధర్, సిపిఎం జిల్లా నాయకులు పారేపల్లి శేఖర్ రావు ఇతర అభిమానులు మిత్రబృందం దగ్గరుండి పూర్తి కార్యక్రమాన్ని నిర్వహించి వీడ్కోలలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడు లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని ఐజేయు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు కోరారు. మంగళవారం పట్టణంలోని సీఐ కార్యాలయం, పోలీ స్ స్టేషన్ ఎదుట నియోజకవర్గ 6 టీవీ రిపోర్టర్ వెచ్చ సందీప్ పై హత్యాయత్నానికి నిరసనగా జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. జర్నలిస్టులపై దాడులు జరిగితే వెంటనే క్రిమినల్ కేసులునమోదు చేయాలన్నారు. జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. సందీప్ పై కత్తులతో హత్యాయత్నం చేసిన వ్యక్తుల ను, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ లో జర్నలిస్టుల రక్షణ చట్టంపై తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జర్నలిస్టులపై వేధింపులు అధికమవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సిఐ చరమందరాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు దుగ్గి ఉషశ్రీ, దొంతగాని రాజా రమేష్, బసవోజు శ్రీనివాస చారి, కీత రామనాదం, దేవరం వెంకటరెడ్డి రాంప్రసా ద్ గౌడ్, జానీపాషా, నక్క నరేష్ గౌడ్, నాగుల్ మీరా, త్రిపురం రమేష్ రెడ్డి, ఆత్కూరి వెంకటేశ్వర్లు, కాంపాటి సందీప్, రామయ్య, తండు నరేష్ తండు వెంకన్న, నరేష్, ఇట్టి మల్ల రామకృష్ణ, నరేందర్, సతీష్, తేజస్, మహేష్ పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి "కళ్యాణ మహోత్సవం"



భువనగిరి, మేజర్‌న్యూస్ ః ఉదయం 10ః30 నుండి 12 గంటల వరకు స్వర్ణగిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి ,సువర్ణభరిత వజ్రాభరణాలతో సుగంధ భరిత పుష్పమాలలతో ఆలంకరించి అర్చక స్వాములు స్వామి వారి నిత్య కల్యాణంను ఘనంగా నిర్వహించారు.కలియుగ ప్రత్యక్ష ధైవము అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారుగా 3వేల మంది భక్తులకు నిత్యాన్నధానంను అందించారు.

# తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయండి

## - కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన డిపో సాధన కమిటీ



తిరుమలగిరి, మేజర్ న్యూస్ : తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేపట్టాలని తిరు మలగిరి మండల కేంద్రం నుండి సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు బస్ డిపో నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు. అనంతరం తిరుమల గిరి బస్ డిపో కన్వీనర్ కడెం లింగయ్య మాట్లాడుతూ తిరుమ లగిరిలో బస్ డిపో నిర్మాణం చేసినట్లయితే తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కావడానికి వీలుగా ఉంటుందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ మరియు వరంగల్ జిల్లాల కొన్ని మండల ప్రజలందరికీ ప్రయోజకరంగా ఉంటుందని వాటితో పాటు ఆర్టీసీ కూడా ఆదాయం పెరిగే అవకాశం ఉన్నదని తెలిపారు. సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేయాలని కలెక్టర్‌ను కోరారు. తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయకపోతే నవంబర్ 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరి పరిసర ప్రాంత ప్రజలను సమీక రించి రిలే నిరాహార దీక్షలు చేపడతామని, దశలవారీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆందోళన, పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బస్సు డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య, ఎస్కే పాషా, వేల్పుల లింగయ్య, కొండ సోమయ్య, చిలకల రమేష్, వేల్పుల కుమార్, రూపని వెంకన్న, స్వచ్ఛంద సేవా సమితి నాయకులు ఉపేందర్, వంగూరి మల్లేష్, కొమురయ్య, కడారి లింగయ్య, సోమయ్య పాల్గొన్నారు.


# కౌన్సిలర్‌కు ధన్యవాదంలు తెల్పిన ముత్తు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో (బీచ్‌మహల్ హైస్కూల్‌ల్లో)స్ధానిక వార్డు కౌన్సిలర్ పచ్చాల హేమలత జగన్మోహన్ స్కావెం.ర్లను నియమించి పాఠశాలలోని టాయిలెట్స్ శుభ్రం చేయుటకు వారికి ప్రతి నెల రూ॥2వేలను అందించడం జరుగుతుందని, ఈ సందర్భంగా వార్డు కాంగ్రేస్ నాయకులు స్యద్ ముల్తానీ షా(ముత్తు)వార్డు ప్రజల తరుపున కౌన్సిలర్‌కు ధన్యవాదంలు తెల్పారు.

# డ్యూటీలకు డుమ్మాలు హాజరు పట్టికలో సంతకాలు..!

## - ఎన్ఆర్ఈజీఎస్‌లో ఏం జరుగుతుంది...?
## - గ్రీవెన్స్ డేకు గైర్హాజరు - వచ్చినట్లు సంతకం
## - చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఎంపీడీవో





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రజల కోసం సేవ చేయాల్సిన అధికారులు విధులకు హాజరుకాకుండా అనధికారికంగా డ్యూటీలకు డుమ్మాలు కొడుతూ కొన్ని రోజుల తర్వాత హాజరు పట్టికలో సంతకాలు పెడుతూ చలాయిస్తున్నారని తెలుస్తోంది. మర్రిగూడ ఉపాధి హామీ కార్యాలయంలో ఉన్న ఒక టెక్నికల్ అసిస్టెంట్ ఈనెల 15 ,16, 18, 19 తేదీలలో విధులకు హాజరు కాలేదని పక్క సమాచారం. ఆ టెక్నికల్ అసిస్టెంట్‌కి సంబంధించి అదే నెల 17వ తారీఖున సూపరింటెండెంట్ క్యాజువల్ లీవ్స్‌గా నమోదు చేశారని తెలుస్తోంది. హాజరుకాని ఫీల్డ్ స్టాఫ్ సిబ్బందికి సంబంధించి హాజరు పట్టికలో ప్రతిరోజు ఉదయం 12 గంటల లోపు సంబంధిత సూపరింటెండెంట్ లేదా ఎంపీడీవో హాజరు రిజిస్టర్ చూసి క్యాజువల్ లీవ్స్ గాని టూర్ అనే పదాన్ని అక్కడ రాయాల్సి ఉంటుంది. అలా చేయకుండా వారం చివరిదాకా అలాగే ఖాళీగా ఉంచడంపై ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలు ఉన్నాయి. వారం రోజుల తర్వాత హాజరు పట్టికలో ఖాళీగా ఉంటే ఏం బాగుంటదని అనుకున్నారో ఏమోగానీ అందరూ ఆశ్చర్యపడే విధంగా 15, 16 తేదీలలో టెక్నికల్ అసిస్టెంట్ సంతకం చేశారు. 18 ,19వ తేదీలో ఎంపీడీవో గ్రీన్ పెన్తో సిఎల్ అని నమోదు చేయడం చకచకా జరిగిపోయాయి. ఇదిలా ఉంటే ఈనెల 21వ తేదీన గ్రీవెన్స్ డే కు హాజరుకాని ఇంచార్జ్ ఏపీవో వచ్చినట్లు సంతకం చేయడంపై ఆంతర్యం ఏంటనే ఫీల్డ్ స్టాప్ చర్చించుకుంటున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన గ్రీవెన్స్ డే ప్రజాపాలన లో సైతం ఆ అధికారులు అటెండెన్స్ రిజిస్టర్ గూర్చి బహిర్గతంగానే చర్చించుకోవడంతో మిగతా శాఖల అధికారులు కంగుతిన్నారు. బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ సిబ్బంది చేసే ఆక్టివిటీస్ పై అవగాహన రాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయా పడుతున్నారు.

***ఎంపీడీవో వివరణ :*** ప్రతిరోజు అటెండెన్స్ రిజిస్టర్ను పర్యవేక్షిస్తాం నాపై వచ్చేవి ఫాల్స్ ఎలిగేషన్స్. సూపరేండెంట్ వద్ద రిజిస్టర్స్ ఉండవలసిన అవసరం వాట్ ఇస్ థ కనసండ్ సూపరడెంట్. యన్ ఆర్ జి యస్ టోటల్ రెస్పాన్సిబులిటి ఎంపీడీఓ. గతంలో ఎంపీడీఓ వాళ్లకు అనుకూలంగా ఉండటానికి సూపరడెంట్ కాడ పెట్టి ఉండవచ్చు. పొద్దున లేచి ఫీల్డ్‌కు వెళ్తారు కాబట్టి సూపరింటెండెంట్ కాడ పెట్టివుండవచ్చు. జిల్లా కలెక్టర్ పిడి, డిఆర్‌డిఎ నిర్ణయం మేరకు నడుచుకుంటాను. అడ్మినిస్ట్రేషన్‌లో నా సొంత నిర్ణయాలు ఉండవు. కొన్ని విషయాలలో చూసి చూడనట్లు వ్యవహారిస్తాము మానవ జన్మ మానవ నైజం. కొంచెం ఇంపార్టెంట్ ఇస్తున్నారు దానికి దగ్గ రియాక్షన్ కూడా ఉంటది. వినలేదు అనుకో దాని ఫలితం ఎట్లా చేయాలో ఎట్లా చేస్తాను. నేను నిన్న కాకా మొన్న వచ్చిన వారిని కాదు ఎక్సిపిరియన్స్ ఉన్నది అని వివరణ ఇచ్చారు.

# అక్రమ కట్టడాలు కూల్చివేత



దామచర్ల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని రెవెన్యూ శివారిలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న సర్వేనెంబర్ 825లో ప్రభుత్వ భూమియందు కొంత మంది వ్యక్తులు అక్రమంగా నిర్మాణం చేయడంతో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలేపాటి ఆదేశాలతో దామరచర్ల తాసిల్దార్ బానోతు జవహర్ లాల్ ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలను సోమవారం కూల్చి వేశారు ఇట్టి భూమిలోని అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకున్నట్లు తాసిల్దార్ జవహర్ లాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ సీఐ వీరబాబు అడవిదేవులపల్లి ఎస్ఐ శేఖర్ మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సుధీర్ సింగ్ పంచాయతీ కార్యదర్శి కత్తి వాసుదేవ్ రెడ్డిలు పాల్గొన్నారు.

# ఖో- ఖో- ఛాంపియన్ షిప్ క్రీడాకారులకు కిట్లు అందజేత



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం ఔట్ డోర్ స్టేడియంలో నిర్వహించే "43వ తెలంగాణ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఖో-ఖో- ఛాంపియన్ షిప్ 2024-2025" పాల్గొంటున్న కొప్పోల్ గ్రామ బాల - బాలికల క్రీడాకారుల జట్లకు ఖో - ఖో- కిట్లు అందజేశారు. వి.కె.ఆర్. కన్‌స్ట్రక్షన్ ఛైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, వెల్గపూరి కర్ణాకర్ రావు. వారికి క్రీడాకారులు, వారి క్రీడా బృందం ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ

## అంతర్జాతీయ స్థాయిలో గాంధీ విగ్రహం ఏర్పాటు హర్షనీయం

చండూర్, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ స్థాయిలో అతిపెద్ద మహాత్మా గాంధీ విగ్రహం హైదరాబాదులోని బాపు ఘాట్‌లో గాంధీ ఆలోచన విధానాన్ని ప్రతిబింబించే విధంగా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించడం హర్షనీయమని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం ఆమోదంతో ప్రపంచంలో అతి ఎతైన మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి సంఘీభావంగా గాంధీజీ విద్యాసంస్థల యందు జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాఠశాల క్యాంపస్ లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్ముడి జీవితం యావత్ ప్రపంచానికి ఆదర్శం మరియు మార్గదర్శనం కావాలన్నారు. బాపూజీ చూపిన సత్యం, అహింసా మార్గంలో భావితరాలు నడవాలని, సుస్థిర విద్య, వైద్యం, సేంద్రీయ వ్యవసాయం, ఇంధనవనరులు, పరిశ్రమల స్థాపన ద్వారా సంపూర్ణ గ్రామస్వరాజ్యం రామరాజ్యం సాధించాలని, తద్వారా గాంధీజీ కలలుగన్న అవినీతిరహిత భారత దేశాన్ని నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు. గాంధీజీ భారీ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హర్షధ్వానాలతో అధ్యాపకులు, విద్యార్థులు ధన్యవాదములు తెలిపారు. గాంధీ గ్లోబల్ ఫామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ చైర్మన్ డా. గున్నా రాజేందర్ రెడ్డి సూచన మేరకు ఈ కార్యక్రమం ఏర్పటు చేయడం చాల సంతోషముగా వుందని డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, కందుల కృష్ణయ్య, పులిపాటి రాధిక, కిరణ్ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

